# కర్నూలు । నంద్యాల
# వార్త

14 సెప్టెంబర్ 2025 ఆదివారం పేజీలు 4


## ఉల్లిగడ్డల బహిరంగ వేలం పాట ఆదివారం రోజు కూడా జరుగును

**కర్నూలు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
మార్కెట్ యార్డు, కర్నూలుకు డా,, ఎ. సిరి, జిల్లా కలెక్టర్ మరియు డా,, బి. నవ్య, జిల్లా జాయింట్ కలెక్టర్ వారు మార్కెట్ యార్డు నందు మార్కెఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లి నిల్వలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వారి ఆధ్వర్యంలో మార్కెఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లిగడ్డలను బహిరంగ వేలము నిర్వహించగా వేలము నందు హోల్ సేల్, రీటైల్ వ్యాపారస్తులు, విద్యా సంస్థలు మరియు హోటల్ యాజమాన్యం వారు పాల్గొని 800 మెట్రిక్ టన్నులు ఉల్లిగడ్డలను కొనుగోలు చేయడమైనది. వేలము నందు క్వింటాకు రూ.50 నుండి రూ. 450 వరకు ధర పలికినదనీ ఎంపిక శ్రేణి కార్యదర్శి ఆర్ జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.. మరియు తేది: 14.09.2025 ఆదివారము రోజు ఉదయం 10.00 గంటలకు మార్కెట్ యార్డు నందు



బహిరంగ వేలము నిర్వహించబడునని తెలియజేయడమైనది. కావున కర్నూలు జిల్లాలోని హోల్సేల్, రీటైల్ వ్యాపారస్తులు, విద్యా సంస్థలు మరియు హోటల్ యాజమాన్యం వారు నేరుగా పాల్గొనవలసినదిగా తెలియజేశారు.రైతు సోదరులకు మరియు కమీషన్ ఏజెంట్లకు తెలియజేయడమేమనగా, మార్కెట్ యార్డు, కర్నూలు నందు మార్కెఫెడ్ వారు కొనుగోలు చేసిన ఉల్లిగడ్డలను బయటకు తరలించుటకు గాను తేది:13.09.2025 మరియు తేది: 14.09.2025 లలో యార్డు నందు ఉల్లిగడ్డల క్రయవిక్రయాలు జరుగవని తెలియజేయడమైనది.రైతు సోదరులకు తెలియజేయడమైనది ఏమనగా, మీరు మార్కెట్ యార్డుకు ఉల్లిగడ్డలు పంట అమ్మకమునకు వచ్చేటప్పుడు మీ యొక్క సరుకును ఆరబెట్టుకొని గ్రేడింగ్ చేసి మురుగులు లేకుండా నాణ్యమైన సరుకును తీసుకొనిరావలెను మరియు తప్పని సరిగా ఈపంట నమోదు ఒరిజనల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకము మరియు బ్యాంకు అకౌంట్ పుస్తకము జిరాక్సు కాఫీలు వెంట తీసుకొనిరావలసినదిగా తెలియజేయడమైనది. వ్యవసాయ మార్కెట్ కమిటి అధికారులు సిబ్బంది, పాల్గొన్నారు.

## హంద్రీకి.. జీడీపీ నీరు విడుదల..!

**: 3,4,5,గేట్లు ఎత్తి 10వేల క్యూసెక్కుల నీరు విడుదల**

**గోనెగ ండ్ల,సెప్టెంబరు,13, ప్రభాతవార్త :**
గాజులదిన్నె ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాలలో వర్షం ఎక్కువ గా కురియడంతో జీడీపీ వరద నీరు వచ్చి చేరుతుంది.దీంతో శుక్రవారం రాత్రి 4,5 గేట్లను ఎత్తి 2000 కూసెక్కులను విడుదల చేశారు. అయితే ఎగువ ప్రాంతాల నుంచి 15వేల క్యూసెక్కులు ఇన్ఫ్లో రావడంతో శనివారం ఉదయం పది గంటలకు 3,4,5 గేట్ల ద్వార 10 వేల క్యూసెక్కులను హంద్రీ నదికి విడుదల చేశారు.కాగా శనివారం సాయంత్రంకు ఇన్ఫ్లో తగ్గిపోయింది.ప్రస్తుతం 376.70 మీటర్లు (3.88టీఎంసీ) వరకు నీటిని నిలువ ఉంచాలని అధికారులు నిర్ణయించారు. సాయంత్రం ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో దగ్గి పోవడంతో చీకటి పడ్డాక గేట్లను మూసి వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాజెక్టు ఎగువ ప్రాంతాలైన పత్తికొండ,మద్దికెర, తుగ్గలి,ఆస్పరి, దేవనకొండ ప్రాంతాలలో శుక్రవారం తెల్లవారుజామున భారీ వర్షాలు కురియడంతో వరద నీరు వచ్చి జీడీపీని చేరింది.ఈ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రంకు ప్రాజెక్టుకు 15 వేల క్యూసెక్కుల చేరాయి.

**- ప్రాజెక్టును సందర్శించిన ఇరిగేషన్ ఎస్ఈ :**
గాజులదిన్నె ప్రాజెక్టును జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రా రెడ్డి, ఈఈ పాండురంగయ్య శనివారం సందర్శించారు. ప్రాజెక్టులో ఎంత నీరు ఉంది ప్రస్తుతం ఇన్ఫ్లో ఎంత ఉంది. అవుట్ గోయింగ్ ఎంత ఉంది అని ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే గేట్ల పరిస్థితిని కూడా తెలుసుకున్నారు.ప్రాజెక్టులోకి ఉదయం వరకు ఇన్ఫ్లో ఎక్కువగా ఉండటంతో 3గేట్ల ద్వార 10వేల క్యూసెక్కులను హంద్రీ నదికి విడుదల చేశారు.ఎలాంటి ఇబ్బంది కలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో జీడీపీ ఏఈ మహమ్మద్ ఆలీ,ఉగ్రనరసింహులు,రంగడు సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో నేతలు కలిసికట్టుగా.. పనిచేస్తారా..!?

- వైసిపికి ఎన్నికలు లబ్ది చేకూరుస్తాయా..
- మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అడుగడుగునా ఇబ్బందులేనా
- కూటమి విజయానికి సహకరించిన నేతలు ఎక్కడ..!?



**రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగరా మోగనున్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది. జనవరిలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఉంటాయని తెలియడంతో నంద్యాలలో మున్సిపల్ఎన్నికలు తెరపైకి వచ్చాయి. నాయకులు తమసత్తా చాటుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. నేతలు నంద్యాలలోనే మకాం వేస్తూ ఎన్నికలకు సంబంధించి ఎలా వ్యవహరించాలో సిద్ధమవుతున్నారు. గత 20 సంవత్సరాల నుంచి కాంగ్రెస్, వైకాపాకు చెందిన వారే మున్సిపల్ పీఠం అధిరోహించగా కూటమి ప్రభుత్వంలో జరిగే మున్సిపల్ఎన్నికలు ప్రాధాన్యతను చాటుకోనున్నాయి. కూటమినేతలు విడిపోతే వైకాపాకు లాభం చేకూరుతుందనే అంశం బలంగా వినిపిస్తున్నది. కూటమిలో బేదాభిప్రాయాలు బహిర్గతంగ కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో భారీమెజార్టీకూటమి ప్రభుత్వానికి దక్కినా నంద్యాలలో కూటమి ప్రభుత్వం అంటనే ప్రజలు విసుగు చెందేలా పాలన సాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.**

**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి :**
కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేందుకు అహర్నిశలు కృషి చేసిన వారిని అధికారం వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్లుగా ఉంది. ఎన్నికల్లో నాలుగునెలలు పార్టీ ఆదేశాలమేరకు ఎవరి స్థాయికి తగ్గ వారు ప్రచారాలు చేసి విజయాన్ని చేకూర్చారు. సొంతఖర్చులు పెట్టుకున్న వారికి పిలుపు ఉండటం లేదు. కూటమినేతలు ఐకమత్యంగా లేకపోవడంతో మున్సిపల్ ఎన్నికలు వైకాపాకు కలిసివస్తాయని కొందరు ఘంటాపథంగా చెబుతున్నారు. మరోవైపు రెండు బలమైన సామాజిక వర్గాలను దూరంగా ఉంచడం, దాడులు,కేసు తదితర అంశాలుకూటమికి ఇబ్బందిపెట్టనున్నాయి. కూటమిలో కౌన్సిలర్గా పోతే అభ్యర్థులు సుమారు రూ.40లక్షలు ఖర్చుపెట్టే వారు కనుచూపుమేరలో లేరనేది స్పష్టమవుతున్నది. అందరు ఐక్యతతో ఉంటే పెద్ద సమస్య ఉండదు. నంద్యాలలో అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల నగారాను మ్రోగించి ఎన్నికలు, ఫలితాలు జనవరి నెలలో ఉండవచ్చునని తెలుస్తుంది. ఈనేపథ్యంలో నేతలు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి అన్నిమార్గాలు అన్వేషిస్తున్నారు. నంద్యాల తెలుగుదేశం పార్టీలో మంచి నాయకులు ఉన్నా ఐక్యత లోపం ఎన్నికల్లో పార్టీని దెబ్బతీయవచ్చుననే అంశం గట్టిగా వినిపిస్తున్నది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించారు. గత ఎన్నికల నుంచి నాయకుల్లో ఐక్యత లేకపోయినా అధిష్టానం ఆదేశాలను పాటించి అభ్యర్థి విజయానికి కృషి చేశారు.మాజీ ఎంఎల్ఏ భూమాబ్రహ్మానందరెడ్డి, మాజీ విత్తనాభివృద్ధిసంస్థ ఎవి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ఏరాసుప్రతాపరెడ్డి, న్యాయవాదులు రామచంద్రరావు,తులసిరెడ్డి, మౌలానా మస్తాక్ అహమ్మద్లు విజయానికి కృషి చేశారు. తర్వాత నేతలు దూరం కావడం గమనార్హం. మున్సిపల్ఎన్నికల్లో ప్రతి నేత ప్రతిష్టగా తీసుకుంటారా, తేలికగా తీసుకుంటారాఅన్నది ఎన్నికలు దగ్గరపడితే స్పష్టమవుతుంది. మరో వైపు కూటమి ప్రభుత్వం ఎన్నికలనుంచి నేటివరకు బిజెపి నాయకలను కలుపుకొని పోకపోవడంతో ఆపార్టీ నాయకులు మున్సిపల్ఎన్నికల్లో సత్తా చాటుకోవాలని చూస్తున్నారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు మున్సిపల్ ఎన్నికల్లో....

• వివరాలు 2లో

## 14జిల్లాకు కొత్త ఎస్పిలు

- ఏడు జిల్లాలకు ఎస్పిలుగా కొత్త అధికారులు
- మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ
- 12జిల్లాలో ఉన్న వారినే ఎస్పిలుగా కొనసాగిస్తున్న ప్రభుత్వం
- నంద్యాల ఎస్పిగా సునీల్షెరాన్

**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఎస్పిల బదిలీలపై కసరత్తు పూర్తయిన అనంతరం ఎవరు ఎక్కడికి బదిలీ అయ్యారన్న వివరాలను ప్రభుత్వం శనివారం వెల్లడించింది. బిఆర్ అంబేద్కర్ కోనసీమ-రాహుల్మీనా, బాపట్ల-ఉమామహేశ్వర్, నెల్లూరు -అజితావేజెండ్ల, తిరుపతి- సుబ్బరాయుడు, అన్నమయ్య- ధీరజ్కు నుగిలి, కడప-నచికేత్, నంద్యాల-సునీల్షెరాన్ ఎస్పిలుగా కొత్త అధికారులను నియమించారు. విజయనగరం-ఎఆర్.దామోదర్, కృష్ణా- విద్యా సాగర్నాయుడు, గుంటూరు-వకుల్ జిందాల్, పల్నాడు-డి.కృష్ణారావు, ప్రకాశం- హర్షవర్ధన్ రాజు, చిత్తూరు-తుషార్డూడి, శ్రీసత్యసాయి-సతీష్కుమార్లను ఇతర జిల్లాల నుంచి బదిలీ చేశారు. యథాతథంగా శ్రీకాకుళం పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరిసీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్గోదావరి, ఏలూరు, ఎన్టిఆర్, అనంతపురం, కర్నూలు జిల్లా ఎస్పిలు ఉన్నారు.

**నంద్యాల నూతన ఎస్పిగా సునీల్షెరాన్ :**
నంద్యాల జిల్లా ఎస్పి అదిరాజ్సింగ్ రాణా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సునీల్షెరాన్ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 14జిల్లాఎస్పిలను బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్వర్వులు వెలువడ్డాయి



## దింపేందుకు చోటు లేక..
## ఉల్లి రైతుల ఇబ్బందులు

**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో రెండు రోజులు ఉల్లిగడ్డలు బహిరంగ వేలం లో భాగంగా నిర్లక్ష్య వైఖరికి స్థలం సరిపోక ఉల్లి తడిసి చాలావరకు నష్టం వాటిల్లింది. ప్రధానంగా ప్రభుత్వము రైతులకు మద్దతు ద్వారా ప్రకటించడం ఉద్దేశము లేక మనకు ఎందుకే అని అనుకున్నారో తెలియటం లేదు కానీ ఈరోజు బహిరంగ వేళలో ఒక్కొక్క లాట్ నంబర్లను వేలంపాటలో సర్చ్ చేయగా ఎక్కువ మొత్తంలో కొనుగోలుదారులు అంతకు ముందే కొనుగోలు చేసిన ఉల్లిని జంబో షడ్ మధ్యలో పెట్టి, సరుకును బయటికి పంపకుండా భద్రపరుచుకొన్నారు. ఈ విషయాన్ని మార్కెట్ యార్డ్ సెక్రటరీ నేరుగా వేలంపాటలో పరిశీలించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ఉల్లిని జంబో షెడ్డులో స్థలం లేక చుట్టుముట్టు దింపుకున్న రైతులు అందువలన వానకు తడిసినట్లు రైతులు ప్రజలు తెలిపారు. షెడ్డులో మధ్యలో ఉన్న ఉల్లిని అడిగి తెలుసుకుని వారికి చురకలు అంటించారు కొనుగోలు చేసిన ఉల్లిని ఎన్ని రోజులుగా ఇక్కడ ఉంచారని సెక్యూరిటీని నిలదీశారు. అలాగే కొనుగోలు చేసిన కొనుగోలుదారులు గోకారి, జె వో ఆనియన్స్, కె ఇలా అనే పేర్లు చాలావరకు ఉన్నాయి. గుర్తించిన ఉంది సందులనుత్వరగా ఇక్కడి నుంచి తీసుకుపోవాల్సిందిగా కొనుగోలుదారులకు తెలిపారు. మరి ఎన్ని రోజులుగా అక్కడ ఉంది కొనుగోలుదారులు ఎందుకు అక్కడే ఉంచినా కూడా సూపర్వైజర్లు సెక్యూరిటీ అధికారులకు ఎందుకు తెలియకుండా ఉన్నారని స్థలం దొరకక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రైతుల పరిస్థితి తెలిసి కూడా ఎందుకు ఇంత నిర్లక్ష్య వైఖరి చూపించాలని అక్కడ ఉన్న వ్యాపారస్తులు రైతులు నివ్వెర పోయారు. మీద చుట్టుముట్టు తడిచే విధంగాఆసక్తి ఉన్న కొనుగోలుదారులను పిలిపించి వేలంపాటలోమస్యపై వివరమైన నివేదిక: కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలుదారులు జంబో షెడ్లో నుంచి కొనుగోలు చేసిన ఉల్లిగడ్డలను సమయానికి తీయకపోవడం వల్ల మార్కెట్లో తీవ్రమైన స్థల సమస్య ఏర్పడింది. ముఖ్యంగా తడిసిన, చచ్చిన ఉల్లిగడ్డలను దింపేందుకు చోటు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే, ఈ పరిస్థితిని సెక్యూరిటీ అధికారులు ఎందుకు గమనించలేదనే ప్రశ్న ముఖ్యంగా ముందుకొస్తోంది. ఉల్లి కొనుగోలు చేసిన తర్వాత సరైన పర్యవేక్షణ లోపించడం, కొనుగోలుదారులతో సమన్వయం చేయకపోవడం వల్ల సమస్య మరింత పెరిగి షెడ్లో సరుకును తీయకుండా వదిలేయడం వల్ల ఇతర రైతులకు సరుకును దింపేందుకు స్థలం లేకపోవడం, మార్కెట్ పని తీరుపై ప్రతికూల ప్రభావాలు ఏర్పడటం జరుగుతోందనీ ఇకమీదట ఇలా జరగకుండా చూడాలని ప్రజలు రైతులు అంటున్నారు.అందువల్ల, మార్కెట్ నిర్వహణలో భాగంగా సెక్యూరిటీ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, సరుకును సమయానికి తీసివేసేలా నిబంధనలు అమలు చేయడం ఎంతో అవసరం. లేకపోతే రైతులు ఎదుర్కొంటున్న అసౌకర్యాలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.



# అందరి సహకారంతో.. అభివృద్ధికి కృషి

**: కర్నూలు జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డా.ఏ.సిరి**



**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. సెకండరీ హెల్త్ డైరెక్టర్ గా పనిచేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ గా నియమితులైన డా.ఏ.సిరి శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కు ఆశీస్సులు అందచేశారు.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడం, జిల్లాలో త్రాగునీటి సమస్య ల పరిష్కారం, భూగర్భ జలాల పెంపు అంశాలపై కూడా దృష్టి పెడతామన్నారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా జిల్లాలో పారిశ్రమికాభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే విద్యా రంగం అభివృద్ధి, ముఖ్యముగా గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా దృష్టి పెడతామని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరమ్మతు పనులు ఏమైనా ఉంటే, వాటిని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పి జి ఆర్ ఎస్





కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పుష్ప గుచ్చాలతో జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.. జిల్లా అధికారులతో సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ గా ఫస్ట్ పోస్టింగ్ అని తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ లుగా నియమితులైన వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడారని, జిల్లాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు పనిచేయాలని సూచించారు.. ప్రజలకు మేలు జరిగే విధంగా, సంక్షేమాన్ని అందించే విధంగా,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా అధికారులు పరిచయం చేసుకుని, పుష్పగుచ్ఛాలు అందించి కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలి : మంత్రి టి.జి.భరత్

**: మంచిని గుర్తించి చెడు జర్నలిజం కు స్వస్తి పలకాలి**
**: ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్**




**కర్నూలు , హాస్పిటల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.శనివారం మోర్య హోటల్ లోని పరిణయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సి ఆర్ ప్రెస్ అకాడమీ మరియు ఏపీడబ్ల్యూజే సంయుక్తంగా కర్నూలు జిల్లా విలేకరుల పునఃశ్చరణ తరగతులు నిర్వహించిన సందర్భంగా ప్రారంభ సమావేశం లో మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు... ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఐ వంటి సాంకేతికత పరిజ్ఞానం అందుబాటు లోకి వచ్చిందని, దీనిని జర్నలిజం రంగంలో వినియోగించుకొని సమాజాభివృద్ధికి తోడ్పడేలా సమాచారాన్ని అందించాలని కోరారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయం అని, యువ జర్నలిస్టులకు అనుభవం కలిగిన జర్నలిస్టులచే జర్నలిజం తరగతులు నిర్వహించడం వల్ల వృత్తిలో మెరుగుదల సాధించగలుతారని తెలిపారు.. ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా లో ఇబ్బడి ముబ్బడిగా సమాచారం ఉంటోందని, అందులో కొంత అవాస్తవాలు కూడా ఉంటాయన్నారు.. ఈ నేపథ్యంలో ప్రజలకు మంచి సమాచారాన్ని అందించాలని మంత్రి సూచించారు.ఆంధ్ర ప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ... 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీడియా అకాడమీ ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జర్నలిజంలో నాణ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. 2014 లో రాష్ట్రం రెండు గా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు మీడియా అకాడమీ లు ఏర్పడ్డాయని, విశాలాంధ్ర పత్రిక లో దాదాపు 30 సంవత్సరాలు పైగా జర్నలిస్ట్ గా పనిచేసి స్వర్గస్తులైన చక్రవర్తుల రాఘవాచారి పేరుతో సి ఆర్ మీడియా అకాడమీ గా పేరు మార్పు చేసి జర్నలిస్టులకు మెలకువలు అందించడం జరుగుతోందన్నారు. మనిషి ఎప్పటికీ నిత్య విద్యార్థి అని, ఎప్పటికప్పుడు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. అనంతరం డెస్క్ కో ఆర్డినేషన్ అంశంపై కర్నూలు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి నవీన్ నాయుడు , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఏఐ ట్రైనర్ విజయ్ కుమార్ శిక్షణ ఇచ్చారు.సమావేశంలో సిఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ మణిరామ్, ఏపీ యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొండప్ప, జాతీయ సభ్యులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గా బాధ్యతలు.. స్వీకరణ

**: కలెక్టరేట్ పరిశీలన జిల్లా అధికారులతో సమావేశం**



**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**
జిల్లాకు నూతనంగా నియమింపబడ్డ కలెక్టర్ డా. ఏ. సిరి కలెక్టర్ ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా ఉదయం 10.40 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్వమత పెద్దలు ప్రార్థనలు నిర్వహించి కలెక్టర్ డా.ఏ.సిరి ని ఆశీర్వదించారు. జిల్లా కోర్టు లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందిందరు. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియచేస్తూ జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య గారు, డి ఆర్వో, ఇతర జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చారు. కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గా పనిచేసి బదిలీ అయిన పి.రంజిత్ బాషాను మర్యాదపూర్వకంగా కలశారు. బాధ్యతలు స్వీకరించడానికి ముందు కలెక్టర్ కార్యాలయం లో కలియ తిరిగారు.



## డ్రోన్ యంత్రంగాన్ని ఉపయోగించుకోవాలి - ఎమ్మెల్యే

**నందికొట్కూరు,సెప్టెంబరు 13,ప్రభాతవార్త:**
గ్రామ స్థాయి యాంత్రికరణ బ్యాంక్ ద్వారా సబ్సిడితో ఇచ్చే డ్రోన్ యంత్రాన్ని రైతులు రసాయనిక ఎరువులు పిచికారి చేయడానికి ఉపయోగించుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో గంగన్న అనే రైతుకు 9.40లక్షలు కాను రూ.5 లక్షల సబ్సిడితో మంజూరు అయిన డ్రోన్ యంత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు.

**సి.ఎం.సహాయ నిధి చెక్కుల పంపిణి:**
మండలంలోని నాగటూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. శనివారం దూదేకుల మాబాషా రూ.18వేల చెక్కును అందజేశారు. అనంతరం కోళ్ళబావాపురం గ్రామంలో సుద్దుల పుణ్యవతి రూ.65,980, కవేటి మన్విత రూ.20,309చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. లబ్దిదారులు సిఎం రిలీఫ్ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.ఈ



కార్యక్రమంలో తిరుపాలు,భగవాన్, భాలీశ్వరుడు, శ్రీనువాసులు, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలి

**: పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. భాస్కర్, ఎం వినోద్ డిమాండ్**




**ఆదోని రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) కర్నూలు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం ఆదోని మెడికల్ కళాశాల ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి, జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీసులతో తోపులాట వాగ్వాదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్(పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సరికాదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 15 నెలలుగా తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వైద్య విద్యను వ్యాపారమయం చేసి కార్పొరేట్ కబంధహస్తాల చేతులలో పెడుతున్నారు. మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిల్ కి లేఖ రాయడం వల్ల 2024 25 విద్యా సంవత్సరంలో 1800 మెడికల్ సీట్లు రాష్ట్రంలో పేద విద్యార్థులు కోల్పోయినటువంటి పరిస్థితి ఉంది. మెడికల్ కళాశాల భూముల్ని 66 సంవత్సరాలకు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకిస్తున్నారు. ఈ నిర్ణయాలు సరైనవి కాదని తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్వహించాలని, ఆదోని మెడికల్ కళాశాల పనులు పూర్తి చేసి తక్షణమే తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఖండ, మహేంద్ర బాబు, ఉపాధ్యక్షులు రమణ, సహాయ కార్యదర్శి మల్లికార్జున,జిల్లా నాయకులు మునిస్వామి,రసూల్, తదితరులు పి డి ఎస్ యు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెలవు దినాల్లో కళాశాలలను నిర్వహిస్తున్న.. యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి..!

**- పీడీఎస్ఓ నాయకుల డిమాండ్**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త;**



సెలవు దినాల్లో కళాశాలలను నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ఓ డివిజన్ కార్యదర్శి శివ, పట్టణ కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం వారు స్థానిక కళాశాలల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలవు దినాల్లో కళాశాలలు నిర్వహించడం తగదన్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేని చదువును అందించాలని, సెలవు దినాల్లో కళాశాలలను నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ స్వామి సమర్థ, వసంత, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నేతలు కలిసికట్టుగా.. పనిచేస్తారా..!?

**(మొదటి పేజీ తరువాయి )** : కీలకంగా వ్యవహరించే అవకాశముందనే వాదనలు వినిపిస్తున్నాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి.ఎన్.మాధవ నంద్యాల పర్యటనలో సైతతం మున్సిపల్ ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తానని చెప్పినట్లు సమాచారం. ఈనేపథ్యంలో జనసేన పార్టీలో ప్రముఖ ఆర్యవైశ్యనాయకులు భవనాశివాసు అలియాస్ శ్రీనివాసులు పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులపై దాడులు చేయడంతో వారిని ఎదిరించలేకపోయినా మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారు. నంద్యాలలో మైనార్టీ, బలిజ, ఆర్యవైశ్య సామాజిక వర్గాలు వరుసస్థానాల్లో ఉన్నారు. బలిజ వర్గీయులను కూడ ఎన్నికల్లో వాడుకుని ఓట్లు వేయించుకుని వాడుకుని పదవులు ఇవ్వకుండ దూరం చేశారనేది వినిపిస్తున్నది. ఎన్నికల్లో ఓటమిపాలైన శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి వర్గంలో సైతం లుకలుకలు మొదలయ్యాయి. గెలుపు ఓటములు సహజమైన కార్యకర్తలకు దూరంగా ఉంటూ నెలకు ఒకసారి మాత్రవే ఎరావడంతో పార్టీలో ఉన్న వారు జీర్ణించులేకపోతున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందినప్పటి నుంచి కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో లేకపోవడం, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి నష్టపోయామే తప్ప లాభపడింది లేదని కొందరు బహిరంగంగా అంటున్నారు. కనుసైగ పాలన సాగిందని, ఎన్నికలు వద్దుబాబోయ్ అని కొందరు చేతులెత్తే పరిస్థితి నెలకొంది. ఆర్యవైశ్యులు, బలిజసామాజిక వర్గాలు ఎలాగైనా తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఎంత ఖర్చుపెట్టడానికిఐనా సిద్దంగా ఉన్నారు. అందరిలో ఆసక్తి రేపుతున్న ప్రశ్న ఏమిటంటే కలిసికట్టుగా పనిచేస్తారా లేదా అన్నది తేలవలసి ఉంది. వైసిపి ఎతేలు మాత్రం మంచి జోష్‌లో ఉన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం

**- వ్యాయామ ఉపాధ్యాయుడు రామన్న సేవలు మరువలేనివి**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త;**



ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా రామన్న ఇటీవల జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రామన్నను శనివారం పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్ అరులయ గుడి వద్ద సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయనకు పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు. వారు మాట్లాడుతూ ప్రశాంత్‌నగర్‌కు చెందిన రామన్న సారు గత 25 సంవత్సరాల నుంచి ఆదోని ఫిలిప్స్ కబడ్డీ టీం సభ్యుడుగా ఉంటూ ఎన్నో విజయాలు అందించి, విద్యార్థులు, క్రీడాకారుల అభివృద్ధికి తోడ్పాటునందించాడన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. స్టేమెంట్ మీట్ నేషనల్ మీట్ యూనివర్సిటీస్‌లో క్రీడాకారులు ఆడేలా కృషి చేశాడన్నారు. ఆయన ప్రస్తుతం పెద్దహరివాణం హైస్కూల్‌లో పీడీగా పని చేస్తున్నాడన్నారు. ఆయనకు తమ కాలనీ తరపున ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ తరపున కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అమర్ ప్రకాష్ ఆధ్వర్యంలో సీనియర్, జూనియర్ కబడ్డీ ప్లేయర్స్ అందరూ సన్మానించడం జరిగిందన్నారు. స్థానికులు, కాలనీవాసులు జయరాం, మారెన్న, రామంజి, దుబ్బగోపి, నాగరాజు, ఎల్లప్ప, రాజు, గోవిందు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**కరూ న్లు విద్య, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రకృతిని మనం ప్రేమిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని స్కందని ఇన్ ఫ్రా ప్రాజెక్టు ప్రతినిధి కుమారి హన్సిక అన్నారు. శనివారం స్థానిక డాక్టర్స్ కాలనీలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో స్కందని ఇన్ ఫ్రా ప్రాజెక్టు వారి సహకారంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్య క్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి ఆధ్వర్యంలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టు ప్రతినిధి కుమారి హన్సిక సహకారంతో కళాశాల ప్రాంగణంలో దాదాపు రెండువందల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల వ్యాయామ అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, ఎన్‌సిసి అఫీసర్ కామ్లి నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్లు సోమశేఖర్, రోషన్న, అధ్యాపకులు, నాగన్న, మాదన్న, పరా య్యవరణ ప్రేమికులు రిటైర్డు డిఎఫ్ఓ జయచంద్రారెడ్డి, రిటైర్డు ఎంపీడిఓ చంద్రశేఖర్‌రావు, స్కందని ఫౌండేషన్ ఉద్యోగులు కవిత, భవాని, శంకర్, కళాశాల ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్కందన ఫౌండేషన్ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మాకా నామ్ ఏక్ పేడ్ నినాదం స్ఫూర్తితో కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి యూనిట్ల సమిష్టి కృషితో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. జగన్నాథ గట్టుకొండపై 800 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించినట్లు స్కందని ఇన్‌ఫ్రా ప్రాజెక్టు ప్రతినిధి పేర్కొన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చక్కగా పర వ్యవేక్షించిన పర్యావరణ ప్రేమికులు, కళాశాల వ్యాయామ అధ్యాపకులు శ్రీనివాసరెడ్డిలను, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## మెడిషన్, ఐఐటిలో సత్తాచాటిన యస్‌డిఆర్ కాలేజి విద్యార్థులు

**: ఘనంగా సన్మానించిన చైర్మన్**

**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన నీట్‌లో నంద్యాల యస్‌డిఆర్ స్కూలు విద్యార్థినీ,విద్యార్తులు సత్తాచాటగా చైర్మన్ కొండారెడ్డి వారిని సన్మానించి అబినందించారు. నంద్యాల యస్‌డిఆర్ కాలేజి విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వం నిర్వహించినమెడిషన్, ఐఐటిలో పరీక్షలోల హాజరై మెడిషన్‌లో 18మంది ఐఐటిలో 8మంది మతసత్తా చాటారు.దీనితో శనివరాము సాయంత్రము కాలేజి చైర్మన్ కొండారెడ్డి వారి కోసం అబినందన సభ బారీగా ఏర్పాటు చేశారు. ఈసందర్బము విద్యార్గినీ విద్యార్థులను సన్మానించారు. ఈసందర్బముగా చైర్మన్ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ఉత్తమ వాతావరణము, నాన్యమైన విద్యాబోదన అదించడము మా ద్యేయం. అదే కారణముతో యస్‌డిఆర్ కాలేజి విద్యార్థి,విద్యార్తులు దేశ వ్యాప్తంగా సత్తా చాటిని కాలేజి పేరును దేశం నలుమూల నిలిపారన్నారు. ఈ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తుండటముతో మా కాలేజి విద్యార్తులు దానిని ఒక చాలెంజీగా తీసుకుని కాలేజి సత్తా నలువైపులా చాటరన్నారు. అందుకే మా కాలేజిలో చదివే విద్యార్థులు పట్టుదలకు మారు పేరు కాబట్టే దేశ వ్యాప్తంగా నిర్వహించే పరీక్షలు నెగ్గారన్నారు. రాబోవు సంవత్సరములో కూడా మరింత మంది ఈ విజయబావుట ఎగరువేస్తారన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రు మాట్లాడుతూ మా చైర్మన్ ప్రోత్సహముతో ఈవిజయం సాదించామని ఇక నుండి మా గ్రామా పిల్లలు హైదరాబాదు, విజయవాడ వెళ్లి చదువనక్కర లేదని ఇక్కడున్న యస్‌డిఆర్ అన్నింటికంటే మిన్న అన్నారు.

## విద్యుత్తు ట్రన్స్ ఫారాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :**



పట్టణంలో వివిధ కాలనీలలో ఉన్న విద్యుత్ ట్రాన్సాఫ్రారాలకు ప్రహరీ గోడ నిర్మించి ప్రమాదాల నుండి ప్రమాదాల నుంచి నివారించాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు రాజీవ్ గృహకల్ప లో అదేవిధంగా 14 ట్రాన్స్ఫర్లు ప్రహరీ గోడ లేక పిచ్చి మొక్కలు మొలకెత్తి ప్రమాదాలకు నిలయంగా మారాయని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వాటిని గుర్తించి తక్షణమే ప్రహరీ గోడలు ప్రజలను ప్రమాదాల భారీ నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జమీయతే ఉలేమా హింద్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- సేవలను కొనసాగిస్తామంటున్న నూతన కమిటీ సభ్యులు**

**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



నంద్యాల జిల్లాలో జమీయతే ఉలేమా హింద్ సేవలను కొనసాగిస్తామని జిల్లా ఉలేమా హింద్ నూతన కమిటీ సభ్యులు తెలిపారు. స్థానిక సాయిబాబానగర్‌లోని కుబ్రామసీదులో నూతన జిల్లా కమిటీ కార్యవర్గసమావేశం శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా ముఫ్తిరఫీసాహెబ్, ఉపాధ్యక్షులుగా అంజద్ బాషసిద్దికి, మౌలానామహబుబ్‌బాష, గులాంముస్తఫా, కార్య దర్శిగా మౌలానాజాఫర్ సాధిక్, కోశాధికారిగా మౌలాలి సాహెబ్ లను, మిగిలిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జమీయతే ఉలేమ హింద్ దేశ వ్యాప్తంగా ముస్లిం సమస్యలపై పోరాడుతున్న సంస్థ అన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యలపై పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. అదేస్థాయిలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్‌బాష మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఎంపికకు సహకరించిన రాష్ట్రమైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి ఎన్ఎండి.ఫిరోజ్,టిడిపి నాయకులు ఫయాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మూడుసంవత్సరాల పాటు కమిటీ ఆధ్వర్యంలో సమిష్టిగా కృషి చేసి ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గతంలో జన్మియతే వులేమా చేసిన సేవా కార్యక్రమాలను యథావిధిగా కొనసాగిస్తామని తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులు, జిల్లా ఇమాముల సంఘం నాయకులు మౌలానా ఇద్రిస్, మౌలానా ఇబ్రహీం, మౌలానా అబ్దుల్‌ఖాదీర్, మౌలానా అబ్దుల్ గఫూర్, పాల్గొన్నారు.

## బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**




బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై శనివారం నంద్యాలలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు దేవాలయాలు, మసీదులు, చర్చిలు తదితర వాటిలో పురోహితులకు, అర్చకులకు, ఫాస్టర్లకు, ఖాజీలకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహనకల్పించి వారితో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. యాక్సిస్టు జస్టిస్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఓ.సంపత్‌కుమార్‌రాజు, మహానంది దేవాలయ ప్రధాన అర్చకులు పూర్ణానంద శర్మ, ఆలయ ఇంచార్జి నాగమల్లయ్య, పాల్గొన్నారు.

## రోడ్డు వేశారు.. కాలువలు మరిచారు..!

**- అంటు రోగాలతో అల్లాడుతున్న కాలనీవాసులు - పలుకుబడి గల వ్యక్తుల ఇంటి సందుల్లోనే సీసీ రోడ్లు**

**మద్దికెర, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన మద్దికెరలోని సాయినగర్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. సీసీ రోడ్ల నిర్మాణం అయితే పూర్తి అయ్యింది కానీ కాలువలు వేయడం మరిచారు. దీంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలబారిన పడుతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. అదే కాలనీలో పలుకుబడి గల నాయకుల ఇంటి సందుల్లో మాత్రమే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారన్న విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి.

## కొర్రపాటి టీచర్ రామయ్య సేవలు మరువలేనివి

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త;**



ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కొర్రపాటి టీచర్ రామయ్య సేవలు మరువలేనివని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు, పట్టణాధ్యక్షులు వై.టి. భీమేష్, ప్రధాన కార్యదర్శి వెంకన్న, సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు అన్నారు. శనివారం కొర్రపాటి టీచర్ రామయ్య 5వ వర్ధంతి వేడుకలను స్తానిక ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి.నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొర్రపాటి టీచర్ రామయ్య ఏఐటీయూసీ సీనియర్ నాయకులుగా ఉంటూ కొదారి మిల్లులో కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశాడన్నారు. ఆయన పోరాటాలు, సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుసేని, షేక్షావలి, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో వెలగని వీధి లైట్లు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రాంకో సిమెంట్ యాజమాన్యం వారు మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థాం మెయిన్‌రోడ్డులో సెంట్రల్ లైట్లు నిర్మించి గ్రామపంచాయితీకి అప్పగించడం జరిగింది. వీటిలో కొన్నిలైట్లు మాత్రమే వెలుగుచున్నాయి. కొన్ని వెలగడం లేదు. రోడ్డుకు అటు ఇటు వున్న లైట్లు ఒకటి వెలిగితే మరోకటి వెలగకపోవడం విడ్డూరం. లక్షల రూపాయలు ఖర్చుచేసి రాంకో వారు లైట్లు నిర్మించి ఇస్తే ఈ లైట్లను మెయింటెన్స్ చేయలేక కొన్ని వెలగకపోతే లక్షల రూపాయలు ఖరుచేసి ఏమిలాభం అని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు కానీ, గ్రామ సర్పంచ్ గానీ చర్యలు తీసుకొని లైట్లు వెలిగేవిధంగా చర్యలు తీసుకోవాలని కొలిమిగుండ్ల మండల ప్రజలు కోరుతున్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జనసైనికులు

**- బాధితా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా**

**దేవనకొండ, సెప్టెంబరు13, ప్రభాతవార్త;**



దేవనకొండ గ్రామంలోని వాల్మీకి కాలనీకి చెందిన బోయ మహాదేవి చాలా సంవత్సరాలుగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతిచెందింది. వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున జనసేన నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు చేతులమీదుగా రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు మాట్లాడుతూ బోయ మహాదేవి మృతి బాధాకరమన్నారు. మానవతా దృక్పథంతో బాధితా కుటుంబానికి సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాధితా కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు, ఈశ్వర్, సతీష్, నరేష్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఆత్మహత్య

**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**

ఉయ్యాలవాడ మండల పరిధిలో ఉన్న రూపనగుడి-ఉయ్యాలవాడ మధ్యలో వున్న బ్రిడ్జిపైకి గత రెండు రోజులుగా కరుస్తున్న భారీ వర్షాలకు కుందూనది ఉధృతంగా ప్రవస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు ఉయ్యాలవాడ మండల తహశీల్దార్ ప్రసాద్ బాబు తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కుందూనదిలోఎక్కువగా నీరు చేరడంతో ఉధృక్తంగా ఏర్పడింది. కనుక కుందూనది వద్దకు కుందూనది ఎగువ ఉన్న పొలాల్లోకి రైతులు వెళ్లరాదని హెచ్చరించడం జరిగింది. ఉయ్యాలవాడ మండలానికి చెందిన ఫకృబీ (70) అనే వృద్ధురాలు ఇంట్లో గొడవపడి కుందూనది తీరానికి వచ్చి కుందూలోపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎమ్మార్వో తెలిపారు. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తహశీల్దార్ ప్రసాద్‌బాబు తెలిపారు.

## నేడు పత్తికొండలో సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ

**తుగ్గలి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



పట్టణంలోని శ్రీకన్యకా పరమేశ్వరికళ్యాణ మండపంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్గొండ మాజీ ఎం.పి.దివంగత సురవరం సుధాకర్‌రెడ్డి స ంస్మరణ సభ నిర్వ:హించడం జరుగుతుందని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రెడ్.సయ్యద్‌సుల్తాన్ తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు సిపిఐ అగ్రనాయకుడు మన మధ్య లేకపోవడం రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని, ఆయన తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతికోసం అంకితం చేశారన్నారు. నేడు జరిగే సంస్మరణ సభకు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## ఉచిత సంతాన సాఫల్యత శిబిరం

**పత్తికొండ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీరామ హాస్పటల్ నందు ఉచిత సంతాన సాఫల్యత శిబిరం ఏర్పాటు చేసినట్లు హాస్పటల్ ఎం.డి.నీకంఠం తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు సంతానం లేనిఒక సమస్య కాదని ప్రైమ్ ప్లేస్ ఫెర్టిలిటి ఒక చక్కని పరిష్కారం అని, అనుభవజ్ఞులైన డాక్టర్లతో ఆధునిక వైద్య విధానాలతో అందరికి అందుబాటులో సంతానం లేని వారికి ఉచితంగా ఏర్పాటు చేయబడిందని ఉచిత ఓపి రిజిస్ట్రేషన్ ఉందని హాస్పటల్ ఎండి తెలిపారు,

## టమోటా రూ.8 ప్రకారం కొనుగోలు-చైర్మన్

**పత్తికొండ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



పత్తికొండ మార్కెట్ యార్డులో టమోటాకు ధర తగ్గి పోవడంతో నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన సి.యం. తక్షణమే ఈ రోజు నుండి కిలో టమోటా రూ.8 లు ప్రకారం కొనుగోలు చేయాలని ఆదేశించినట్లు మార్కెట్ యార్డు చైర్మన్ అల్లంకొండ నబిసాహెబ్ తెలిపారు. కావున రైతులు టమోటాలను నాణ్యమైన గ్రేడింగ్ చేసుకొని మార్కెట్ యార్డుకు తీసుకొని వచ్చి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు అమ్ముకోవాల్సిందిగా చైర్మన్ తెలిపారు.

## వాసాపురం వెంకటేశ్వరస్వామిని భారీ సంఖ్యలో దర్శించిన ప్రజలు

**రుద్రవరం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. శనివారంను పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు వారణాసిగోపిశర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి కుంకుమార్చన, ధూప దీప నైవేధ్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు, నంద్యాల, కడప, ప్రకాశం జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఆలయంలో తువ్వపల్లె గ్రామానికి చెందిన కోలాటం బృందం చేసిన ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటుచేశారు.

## విద్యార్థులకు వైద్యపరీక్షలు

**మహానంది, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**



మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. తిమ్మాపురం వైద్యశాలకు చెందిన ఎంపీహెచ్ఈవో ఉశేన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తనమూనాలు సేకరించి మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో పి హెచ్ ఎన్ అమినాబి, సూపర్‌వైజర్ నరసింహారావు, హెచ్ఎం సత్యాలు, హెల్త్ అసిస్టెంట్ రహిమాన్, మహాలక్ష్మి, సునీత, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**




ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శనివారం వృక్షయజ్ఞం సొసైటి ఆధ్వర్యంలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా వృక్షయజ్ఞ వ్యవస్థాపకురాలు లావణ్య మొక్కలు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు మొక్కలు అవశ్యకత గురించి తెలియజేశారు. ప్రతిఒక్కరు చెట్లను నాటడం ద్వారా భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత లేకుండా జీవించగలుగుతామని వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్లుగా సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరు ముందుకు వచ్చి ఈరోజు చెట్లను నాటితే రేపటి తరాలకు అవి చక్కని నీడ, ఫలసాయాన్ని ఇస్తాయని వివరించారు. అనంతరం వందమంది భక్తులకు ఉచితంగా పారిజాతం, మారేడు, తులసి, కానుగ, వేపా వంటి మొక్కలను పంపిణి చేశారు.

# అంగరంగ వైభవంగా దశిమి మహోత్సవం

**– కన్నుల పండుగగా సాగిన అశ్వసేన**

**గోనెగండ్ల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** కొలిచే వారికి కొంగుబంగారంగా, భక్తుల కొర్కెలు తీర్చే చింతాలముని నల్లారెడ్డి దశిమి వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం ప్రారంభ మయ్యాయి. ఆదోని డివిజన్‌లో అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశిమి ఉత్సవానికి ప్రత్యేకత ఉంది. వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దశిమి మహోత్సవం ఐదు రోజుల పాటు వైభవంగా జరునుంది. సోమవారం తెల్లవారుజామున పల్లకి సేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దశిమి ఉత్సవంను భక్తులు ఘనంగా నిర్వహించారు. అలాగే 14 వతేదిన సాంస్కృతిక కార్యక్రమాలు, 15 వతేదిన పారువేట ఉత్సవం, 16వ తేదిన ఆరాధన ఉత్సవంతో స్వామివారి దశిమి ఉత్సవాలు ముగుస్తాయి.



**పాడి పంటలకు తెలిపే అశ్వం నడకః–** స్వామి వారి అశ్వసేన ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుంది. అశ్వంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. దేవాలయ పీఠధిపతులు స్వామి వారి అశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం రాత్రి 2గంటలకు ఓబులేసు స్వామి దేవాలయం నుంచి అశ్వాని ్న మేళతాళలతో ఊరేగిస్తు చింతాలముని నల్లారెడ్డి స్వామి దేవాలయం కు చేరుకుంది. ఆ దారిలో భక్తులు అశ్వానికి పళ్లు, పూలు సమర్పిస్తారు. అశ్వం కదిలే కదిలికలను బట్టి ఆ ఎడాది పాడి పంటలు ఉంటాయాని భక్తులు నమ్మకం

**ః– ప్రముఖుల ప్రత్యేక పూజలుః–** చింతాలముని నల్లారెడ్డి స్వామివారి దశిమి మహోత్సవానికి శనివారం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తో మాజీ ఎంపీపీ వైసీపీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మన్సూర్, ఉరుకుందరెడి ్డతో పాటు జనసేన ఇన్‌చార్జి రేఖగౌడ్ జనసేన నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.



## నూతన కలెక్టర్ కు అభినందనలు



**కర్నూలు కార్పొరేషన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు అయిన శ్రీ నాగరాజు, జిల్లా సెక్రెటరీ అయిన శ్రీ లక్ష్మీరాజు వారి ఆధ్వర్యంలో నూతనముగా కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు శ్రీమతి డాక్టర్ అట్టాడ సిరి, మేడం గారిని నేడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. తిశిళిళీతి కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో కర్నూల్ డివిజన్ ప్రెసిడెంట్ వి. రామాంజనేయులు, కర్నూల్ డివిజన్ సెక్రెటరీ వేణుగోపాలరావు కలిసి కలెక్టర్ గారికి పుష్పగుచ్ఛం అందించారు, నూతనముగా భాధ్యత చేపట్టిన కలెక్టర్ గారికి అభినందనలు తెలిపారు, మరియు రెవెన్యూ సభ్యులు కర్నూల్ డివిజన్ ట్రెజరర్ విష్ణు ప్రసాద్, కలెక్టరేట్ యూనిట్ సెక్రటరీ లోకేశ్వర్ రెడ్డి, తిశిరితిది మహిళా వింగ్ చైర్మన్ శ్రీమతి సహారా బాను మరియు ఇతర తిశిళిళీతి సభ్యులైన లోకేశ్వరి, శివరామ్, దినోజ్ రాజశేఖర్, క్రిష్ణ వేణి, ప్రకాష్ రాజ్ మిగతా ఇతర తిశిళిళీతి సభ్యులందరూ పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కి ఘనమైన నివాళి



**కర్నూలు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** కార్పొరేట్, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయడమే సీతారాం ఏచూరికి అర్పించే ఘనమైన నివాళి, అలాంటి పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ గారు పిలుపునిచ్చారు. ఈరోజు సిపిఎం నగర కమిటీల ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ పూర్వపు ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయాలు = సిపిఎం వైఖరి అనే అంశంపై సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన సభ జరిగింది.. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ గారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి భారత రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించారని దేశంలో రాజకీయ పార్టీలన్నీ ఒకే వేదికపై వచ్చేలాగా కృషిచేసిన మొదటి వ్యక్తి సీతారాం ఏచూరి అని ఆయన కొనియాడారు. భారతదేశ రాజకీయాల్లో వివిధ పార్టీలను ఏకం చేయడంలో గతంలో సిపిఎం అఖిలభారత కార్యదర్శిగా పనిచేసిన హరి కిషన్ సింగ్ సుజిత్ గారు ఉండేవారని, ఈ కాలంలో సీతారాం ఏచూరి ఆ లోటును తీర్చారని ఆయన తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో కూడా నరేంద్ర మోడీకి ఊడిగం చేసే ప్రభుత్వాలు ఉండడం వల్ల ఆంధ్ర రాష్ట ప్రజలకు నష్టం జరుగుతున్నదని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి,, జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జి రామకృష్ణ, అలివేలమ్మ, నగర నాయకులు ఎం విజయ్ నర్సింలు నగేష్ పాల్గొన్నారు.

## నర్సుల సమస్యల పరిష్కారానికి ఏకగ్రీవ తీర్మానాలు

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :**




ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ కర్నూలు జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి రాధమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి కోటమ్మ, ఏ పి జె ఏ సి నాయకులు కావాకన్నా, ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జోన్4 పరిధిలో ఖాళీగా ఉన్న హెడ్ నర్స్, నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తీర్మానించారు. అదేవిధంగా డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న హెడ్ నర్స్, నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టులు, అలాగే డీఎంఈ పరిధిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వంద శాతం జీతభత్యాలు ఇవ్వాలని, నర్సింగ్ సిబ్బందికి రెగ్యులర్ బదిలీలు జరగాలని, కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా బదిలీలు వర్తింపచేయాలని తీర్మానించారు. మొత్తం 42 అంశాలను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి శాంతి, భవాని, జిల్లా కార్యదర్శి బంగారి, ట్రెజరర్ లక్ష్మీ నరసమ్మ,. ఈ సి సభ్యులు శాంతిలత, సోమేశ్వరి, ఉమారాణి, కృష్ణవేణి, ఉమాదేవి పాల్గొన్నారు.

## భాష్యం నివాస్ హిందీ దివాస్



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని భాష్యం పాఠశాలలో హిందీ దివాస్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ , రాయలసీమ (5) జెడ్ఈఓ మాచాని కవిత ఆదేశాల మేరకు హిందీ భాష దినోత్సవం జరుపుకోవడం జరిగింది. దేశ అధికార భాషగా హిందీని స్వీకరించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం హిందీ దివస్ లేదా జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటామని భాష్యం జెడ్ఈఓ మాచాని కవిత అన్నారు. దేవ నాగరిలిపిలో ఉన్న హిందీ భాషను సెప్టెంబర్ 14, 1949లో భారత దేశ అధికారిక భాషగా స్వీకరించారని మొదటి హిందీ దివస్ సెప్టెంబర్ 14 .1953 నా నిర్వహిం చారని తెలిపారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి 1977లో ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించడం గమనార్హం అన్నారు. బాషా పట్ల తన మద్దతును ఆయన తెలియజేశా రన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 43.6 మంది ప్రజలు హిందీ మాట్లాడ తారని గుర్తించారు. అదేవిధంగా భాష్యం ప్రిన్సిపల్ నాగరాజ్, అనురాధలు విద్యార్థిలను ఉద్దేశించి హిందీ భాష ప్రాముఖ్యతను గురించి కొనియాడారు. భాష్యం పాఠశాల హిందీ ఉపాధ్యా యుడు ఉరుకుంద మాట్లాడుతూ భారతదేశానికి హిందీ భాష కిరీటం లాంటిది అంటూ కొనియా డారు. విద్యార్థులు హిందీ పద్యాలు గేయాలు ఆలపించారు హిందీ కవులు కబీర్దాస్ రహీం మీరాబాయి సుభద్ర కుమారి చౌహన్ వంటే వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు పలువురిని అలరించారు. హిందీ ఉపాధ్యాయులు సమీ ఉల్లా, ఉరుకుంద, శశికళలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## అంబేద్కర్ గురుకులాలకు పాత టైం టేబుల్ ప్రవేశపెట్టాలి

**– ఎస్టీయు**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**




డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఉపాధ్యా యులకు పాత టైం టేబుల్ ప్రవేశ పెట్టాలని ఎస్టీయు గురుకుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు డా.కె లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్టీయు భవన్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల టీచర్స్ జిల్లా సమావేశం జరిగింది. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యు ప్రదీప్ మాట్లాడుతూ గురుకులాల్లో జీవో నం.46 (ఎస్ఓపి) ప్రకారం 7.45 నిమిషాల నుండి 3 గంటల వరకు టైం టేబుల్ ప్రస్తుతం అమలులో ఉందని ప్రస్తుతం రాష్ట్రంలో చాల గురుకులాల్లో క్వార్టర్స్ లేవని ఉన్నా అరకొరగా ఉన్నాయని పాత టైం టేబుల్ 8.75 నిమిషాల నుండి 4 గంటల వరుకు అమలు చేసినా స్టాండర్డ్ అపరేషన్ ప్రొసిజర్ జివో ఎంఎస్ నం.46 ప్రకారం విధులు కొనసాగించవచ్చని తెలిపారు. ఎస్టీయు గురుకుల విభాగ నాయకులు ఎస్ నబిరసూల్ మాట్లాడుతూ గురుకులాల్లో క్వార్టర్స్‌కు గత ఒకటిన్నర సంవత్సరాల నుండి పూర్తి హెచ్ఆర్ఏ పేరుతో దాదాపు రూ.8 వేల నుండి రూ.15 వేల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్ కిరణ్‌రాజు మాట్లాడుతూ గతం నుండి పెండింగ్‌లో ఉన్న ప్రిన్సిపాల్స్ మెయింటెన్స్ బిల్లులు విడుదల చేయాలని, సొసైటి కోర్టు కేసులను క్లియర్‌చేసి పదోన్నతులు విడుదల చేయాలని కోరారు. పార్ట్‌టైం టీచర్ల వేతనాల సమస్యలు పరిష్కరించాలన్నారు. గురుకుల విభాగ నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, నరసింహా స్వామి, మునయ్య, విజయభాస్కర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవనకొండవాసి పొట్లన్నగారి మాధవరావుకి డాక్టరేట్

**– హర్షం వ్యక్తం చేసిన బంధువులు, శ్రేయోభిలాసులు, దేవనకొండవాసులు**



**దేవనకొండ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ;** దేవనకొండ నివాసి అయిన పొట్లన్నగారి మాధవరావు గ్రంథాలయశాఖ అధ్యాపకుడిగా కడప జిల్లాలోని వేంపల్లి ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్నారు. ఈయనకు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ గ్రంథాలయశాఖ డాక్టరేట్‌ను ప్రదానం చేసిది. గత 30 సంవత్సరాల నుంచి గ్రంథాలయ శాఖలో అధ్యాపకునిగా పనిచేస్తున్న పొట్లన్నగారి మాధవరావు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలోని డాక్టర్ కె.సురేంద్రబాబు పర్యవేక్షణలో పరిశోధన ప్రారంభించాడు. ఇతను పరిశోధన అంశం యూస్ ఆఫ్ పీరియాడికల్స్ బై ది ఫ్యాకల్టీ అండ్ రీ సెర్చ్ స్కాలర్‌షిప్ ఇన్ ఆంధ్ర అండ్ ఎస్‌వీ యూనివర్సిటీ లైబ్రరీస్ ఏ స్టడీ దాదాపు నాలుగు సంవత్సరాల పాటు ఈ పరిశోధన గ్రంథంలో అధ్యాపకులు, పరిశోధనా విద్యార్థులు ఏ అంశాలపై పిరియాడికల్‌ను ఉపయోగిస్తారు అనే విషయంపై విశ్లేషణాత్మకంగా పరిశోధన చేశారు. గత మూడు దశాబ్దాల కాలంపాటు ఈయన అనేక అంతర్జాతీయ జాతీయ, రాష్ట్ర స్థాయిలోని సమావేశాల్లో అనేక పరిశోధనా పత్రాలను సమ్పపంచారు. నేడు రాయలసీమలో పనిచేస్తు్న ప్రభుత్వ కళాశాలల గ్రంథాలయాలశాఖ అధ్యాపకుల్లో ఈయన ఒక్కడే ఉండడం గమనార్హం. ఈయన సతీమణి డాక్టర్ నాగలక్ష్మిదేవి కూడా ఇదే కళాశాలలో తెలుగు శశాధిపతిగా పనిచేయడం గమనార్హం. తమ కళాశాలలో పనిచేస్తున్న గ్రంథాలయశాఖ అధిపతి పొట్లన్నగారి మాధవరావుకు డాక్టరేట్ రావడం పట్ల బంధువులు, శ్రేఓభిలాషులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రంజిత్ కుటుంబానికి రూ.50 లక్షలు అందించాలి

**– వాల్మీకి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ డిమాండ్**



**ఆలూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త ;** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రంజిత్ కుటుంబానికి రూ.50 లక్షలు అందించాలని వాల్మీకి సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హొళగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో నివాసముంటున్న రంగస్వామి కుమారుడు పొట్టకూటి కోసం రోజూ ఫోటోగ్రఫీతో హెల్పర్‌గా పని చేస్తూ వచ్చిన డబ్బులతో రంజిత్ తన కుటుంబాన్ని పోషించేవాడన్నారు. ప్రతి రోజూ తన పనికి ఎలా వెళ్లేవాడో అలానే శుక్రవారం ఉదయం పెద్దహ్యాట నుంచి హొళగుందకు బైకుపై వెళ్లే సమయంలో వెనక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఓవర్ టేక్ చేసే సమయంలో బస్సు వెనకభాగం బైకుకు బలంగా తగలడంతో బైకు వెనక కూర్చొన్న రంజిత్ అక్కడికక్కడే మృతిచెందా డన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిమిత్తం రంజిత్‌ను తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు లేక అంబులెన్స్‌లు లేక సరైన వైద్యసేవలు లేకపోవడంతో ప్రయివేట్ వాహనంలో ఆదోనికి తీసుకెళ్లారన్నారు. కానీ అప్పటికే రంజిత్ ప్రాణాలు విడిచాడన్నారు. జరిగిన ప్రమాదంపై రాయలసీమ ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పందిస్తూ ఆర్టీసీ బస్సు కారణంగా మృతిచెందిన రంజిత్ కుటుంబానికి న్యాయం జరి గేలా విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని ఫోన్ ద్వారా పరామర్శించారన్నారు.

## దోమల నియంత్రణ కోసం యాంటీ లార్వా ద్రావణం పిచికారి




**చిప్పగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మండలంలోని నగర డోన గ్రామంలో దోమల నియంత్రణ కోసం యాంటీ లార్వా ద్రావణంను స్ప్రే పిచికారి చేయించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి సిసింద్రీ శనివారం విలేకరులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి సిసింద్రీ మాట్లాడుతూ గ్రామంలో డెంగు కేసు నమోదు కావడం తో పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామమంతా యాంటీ లార్వా ద్రావణం స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మురికికుంటలను, గుంతలను, గ్రావెల్ తో పొడిచి, నీటి నిల్వ ఉండకుండా, గ్రామ సర్పంచ్ మల్లమ్మ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ముందస్తు చర్యల్లో భాగంగా వీటిని చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య నియంత్రణే ధ్యేయంగా గ్రామపంచా యతీలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో చెత్త ఉడిపించి, మురికి కాలువలను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మంచినీటి ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేస్తున్నట్లు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కనకదాసు విగ్రహం ధ్వంసం వారిని శిక్షించాలి

**: సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఖండన**




**హొళగుంద, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** మనెకుర్తి గ్రామంలో మాదాసి మాదారి కురువ ఆరాధ్య దైవమైన భక్త కనకదాసు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ కార్యదర్శి అబ్దుల్ రహమాన్‌లు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలోని మనెకుర్తి కనకదాసు విగ్రహం చేయి విరగ్గొట్టడం ద్వారా ఈ దుండగులు సామాజిక సామరస్యాన్ని భంగపరిచేలా, ప్రజల మనోభావాలను గాయపరిచేలా వ్యవహరించారన్నారు. ఈ ఘటన స్థానిక ప్రజలలో ఆగ్రహాన్ని, ఆందోళనను రేకెత్తించింది. కనకదాసు సామాజిక సంస్కరణలకు, భక్తి ఉద్యమానికి చిహ్నంగా నిలిచిన మహనీయులు. ఆయన విగ్రహాన్ని ధ్వంసం చేయడం ద్వారా ఈ దుష్కృత్యం సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రగా ఎస్ డి పి ఐ పార్టీ భావిస్తుందన్నారు. ఈ ఘటనకు సంబంధించి వెంటనే సమగ్ర దర్యాప్తు జరిపి, దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. ధ్వంసం చేయబడిన కనకదాసు విగ్రహాన్ని తక్షణమే పునరుద్ధరించి, దాని భద్రతకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు స్థానిక ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించే చర్యలు చేపట్టాలి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, సామాజిక శాంతి, సామరస్యాన్ని కాపాడేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ సభ్యులు భాష, అస్లం, షఫీ, ఆఫీజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తుకొస్తున్నాయి..గుర్తుకొస్తున్నాయి..

**– 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు**

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 13, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరాఘవేంద్ర పబ్లిక్ స్కూల్‌లో 2000–01 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాఘవేంద్ర స్కూల్‌లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధస్థాయిలో వారు హాజరయి అనాటి మధురజ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ ఎర్రం పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ మాలతిల ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్రస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజల్వన చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఇలా అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విజ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను కొనియాడారు. ప్రిన్సిపాల్ మాలతి, వసంతలక్ష్మి, మహేశ్వర్‌రెడ్డి, మునీర్‌బాష, నరసింహారెడ్డి, లక్ష్మిపతి, వెంకటేశ్వర్లు, జనార్థన్, భాస్కర్‌లను సన్మానించారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్, బెంగుళూర్, కరూ ్నలు తదితర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సౌజన ్య, డా.తనుజా, రజని, జాకీర్ హుసేన్, హరికృష్ణ, నరసింహా, చక్రవర్తి, ఆదినారాయణ, మహబూబ్ పీరా, సుబ్రమణ్యం, సురేష్, రఘు కార్తీక్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యకళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి

**– పిడిఎస్‌యు రాష్ట్రఅధ్యక్షులు ఎస్ఎండి. రఫీ**



**నంద్యాల, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** ఎపి ప్రభుత్వం ఈనెల 4న రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో 17కొత్త వైద్యకళాశాలల్లో పదింటిని పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించడం ఆందోళనకరమని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ అన్నారు. ఆయన శనివారం మాట్లాడుతూ ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుకొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల , పార్వతీపురం కళాశాలలను 33 సంవత్సరాల లీజుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించడం ద్వారా 1500 ఎంబిబిఎ్ సీట్లు ప్రభావితమవుతాయన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి రిజర్వేషన్ కోటాను 50శాతం తగ్గించి 50శాతం సీట్లను మార్కెట్‌రేట్లతో విక్రయించడం వల్ల ఫీజులు అమాంతం పెరుగుతాయన్నారు. జగన్ ప్రభుత్వం నాబార్డు నిధులు రూ.8,500కోట్లతో 17కళాశాలల నిర్మాణానికి చొరవ తీసుకున్నప్పటికి, 2023లో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్టణం, నంద్యాలతో కలిపి 5కళాశాలలున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం 2024లో పులివెందులను తిరస్కరించి 80శాతం నిర్మాణం పూర్తయిన పది కళాశాలల్లో ఎంబిబిఎస్ సీట్లను రద్దు చేయమని ఎన్ఎంసికి లేఖ రాసింది. ఇది పేద విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. గత వైకాపా ప్రభుత్వం జిఓ నెం.107, 108 ద్వారా సెల్ఫ్ ఫైనాన్స్ కోటాను ప్రవేశపెట్టి ఎస్‌సి ఎస్‌టి, బిసి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిందన్నారు. యువగళం పాదయాత్రలో నారాలోకేష్ ఈ జిఓలను 100 రోజుల్లోరద్దు చేసి వందశాతంసీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కాని అధికారంలోనికి వచ్చిన తర్వాత హామీలు నీటి బుడగలయ్యాయన్నారు. 2027–28 నాటికి మదనపల్లె, ఆదోని, మార్కాపురం, పులివెందుల కళాశాలలను పిపిపిలో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఫీజులు ఏడాదికి రూ.8లక్షల ప్రకారం ఎంబిబిఎస్ కోర్సుకు అరకోటి రూపాయల వరకు వ్యయమవుతాయన్నారు. అదే ప్రభుత్వ కళాశాల అయితే రూ.5లక్షలతో సరిపోతుందన్నారు. ప్రభుత్వం పారదర్శకత లేకుండ కన్సల్టెన్సీల ద్వారా కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్రలు పన్నుతోందన్నారు. చిత్తూరు అపోలో సంస్థ ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగిస్తూ కొత్త ఆసుపత్రి నిర్మించకపోవడం, ప్రైవేటు ఆసుపత్రుల్లో అధికఫీజులతో అరకొర వైద్యం అందడం సామాన్యులకు నష్టం కలిగిస్తోందన్నారు. ఈ పిపిపి మోడల్ విస్తరిస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే ప్రమాదం ఉందన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం ఈ విధానాలన్ని ఖండిస్తూ 10కళాశాలల పిపిపి నిర్ణయాన్ని ఉపసంహరించాలని డిమాండు చేస్తున్న దన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని, జిఓ 107, 109లను రద్దుచేసి వందశాతం సీట్లను ప్రభుత్వ కోటాలో భర్తీ చేయాలని, 17వైద్య కళాశాలలను ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని మహమ్మద్‌రఫీ డిమాండు చేశారు.

## పట్టుబడిన వాహనాలు 15న వేలం

**నందికొట్కూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**

స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడి సీజ్ అయిన మూడు వాహనాలను కర్నూలు ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.రాముడు ఆధ్వర్యంలో ఈ నెల 15న వేలం నిర్వహిస్తున్నట్లు సి.ఐ.రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ప్రభుత్వ నిభంధనల మేరకు ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెనని సి.ఐ. పేర్కొన్నారు.

## 17న నిరుద్యోగుల ఆవేదన సదస్సును జయప్రదం చేయండి

**నందికొట్కూరు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**




నిరుద్యోగుల సమస్యను పరిష్కారించడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని, అందుకు ప్రభుత్వానికి తెలియజేసేందుకు ఈ నెల 17న విజయవాడ నగరంలో జరిగే నిరుద్యోగుల ఆవేదన సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొంగర శ్రీనువాసులు, జిల్లా కార్యదర్శి నాగరాముడు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిరుద్యోగుల ఆవేదన సదస్సుకు సంభంధించిన పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతు 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబునాయుడు వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తి స్థాయిలో మోసం చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల30వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడమే కాకా 40 సంవత్సరాల రాజకీయ అనుభవంతో నేను రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగవకాశాలు కల్పిస్తానని హామీ ఇవ్వడమే కాకుండా రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడదుస్తున్నా ఎలాంటి చర్యలు లేవన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులను ఒక్క తాటిపైకి తెచ్చి ఉపాధి ఉద్యోగాల సాధన కోసం ఉద్యమాలు కొనసాగించడానికే ఆవేదన సదస్సు నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. సిపిఐ నాయకులు వి.రఘురాంమూర్తి, పట్టణ కార్యదర్శి శ్రీనువాసులు, ఏఐవైఎఫ్ నాయకులు శేషన్న, రమేష్, విల్సన్, పాల్గొన్నారు.

## రాయల్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా హిందీ దినోత్సవం

**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



స్థానిక నబీనగర్‌లోని రాయలల్ పబ్లిక్ స్కూల్లో హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్‌వలి, డైరెక్టర్ యాకూబ్, ముఖ్య అతిథిగా హిందీ ఉపాధ్యాయురాలుశ్రీదేవి పాల్గొన్నారు. వారు మాట్లా డుతు హిందీ యొక్క ప్రాముఖ్యత గురించి వివరిం చారు. హిందీ నేర్చుకో వడం వలన భారతదేశ సంస్కృతి గురించి చాల బాగా అర్థం చేసుకోవచ్చునన్నారు. హిందీ భాష కేవలం మార్కుల కోసం కాకుండా హిందీ నేర్చుకోవడం వలన ఉద్యోగ, వ్యాపార రంగాల్లో దేశంలో ఎక్కడైన రాణించవచ్చున్నారు. హిందీ భాష మన దేశ సంస్కృతి సభ్యతకు చిహ్నంగా భావించడం జరిగింద న్నారు. సెప్టెంబరు 14న హిందీ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నదని తెలిపారు. అనంతర పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. హిందీ దినోత్సవం సంధర్భం గా నిర్వహించిన టాలెంట్ టెస్ట్, వ్యాసరచన పోటీలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు హుస్సేన్‌బాష, చాందిని, రిజ్వానా, రషీదా, సుమతి పాల్గొన్నారు.

## మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో.. జాప్యాన్ని నివారించాలి..!

**– ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లురఘునాథరెడ్డి**

**చాగలమర్రి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :**



ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, నిర్ణీత గడువులోగా మంజూరు చేయుటకు తగుచర్యలు తీసుకోవాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లురఘునాథరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం చాగలమర్రి ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో మండలశాఖ అధ్యక్షులు మస్తాన్‌బాష, అధ్యక్షన జరిగిన సమావేశంలో మల్లురఘునాథరెడ్డి మాట్లాడుతూ మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు సంవత్సరాల తరబడి ఈ హెచ్ఎస్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్యాకేజి పేరుతో వైద్యచికత్సకు అయిన ఖర్చులో తక్కువ మొత్తాన్ని మంజూరు చేస్తున్నారని, వెంటనే ప్యాకేజి రేట్లు పెంచాలని డిమాండు చేశారు. అంతర్ జిల్లా బదిలీలలో స్పౌజ్ కేటగిరి క్రింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ బదిలీకి అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.శివశంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర భారం తగ్గించకపోతే బహిష్కరణకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్థిక బకాయిల చెల్లింపునకు వెంటనే రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరారు. అలాగే 12వ పిఆర్‌సి కమిటీని ఏర్పాటుచేఏయాలని, మధ్యంతర భృతి మంజూరు చేయాలని, సిపిఎస్ రద్దు , 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాతపెన్షన్ అమలు చేయాలని, 2008, 1998 డిఎస్‌సి, ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవీవిరమణ వయసు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మహబుబ్‌బాష, జిల్లా కార్యదర్శి ఉస్మాన్, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, అంబటిరాజశేఖరరెడ్డి, పి.నరసింహులు, ఎస్‌టియు కార్యకర్త గురుచంద్రుడు పాల్గొన్నారు.

## పి.కోటకొండలో కూలిన మట్టిమిద్దె..

**దేవనకొండ, సెప్టెంబరు 13, ప్రభాతవార్త;** మండలంలోని పి.కోటకొండలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి చాకలి నాగమ్మ, గిడ్డయ్య దంపతులకు చెందిన ఇంటి పై కప్పు కూలిపోయింది. దీంతో ఇంట్లోని తిండి గింజలు, వస్తువులు ధ్వంసమయ్యాయి. తమకు సెంటు స్థలం కానీ, భూమి కానీ లేదని, ఉన్న ఒక్కగానొక్క కుమారుడు యేడాది క్రితం మృతిచెందాడని వారు వాపోయారు. ఇంటి మిద్దె కూలిపోవడంతో తాము నిరాశ్రయులయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకునేందుకు దాతలు, ప్రభుత్వం ముందుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజల్లో చైతన్యం కలిగేలా విస్తృత ప్రచారం చేయండి..

: నగరపాలక సంస్థ కమిషనర్
: సామాజిక మాధ్యమాల ప్రభావితులతో సమావేశం..
: ప్రతిభ కనబరిచిన వారికి రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డు



**కర్నూలు కార్పొరేషన్ సెప్టెంబర్13. ప్రభాతవార్త :** నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు ప్రజల్లో చైతన్యం కలిగేలా సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ కోరారు. శనివారం నగరపాలక కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో ( సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత బలపరిచేందుకు "జ్యూ్మ్ రేట్ల్" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా సామాజిక మాధ్యమాల ప్రభావితులు వినూత్నమైన, ఆకర్షణీయమైన పోస్టులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. రాబోయే 100 రోజుల్లో సరికొత్త ఆలోచనలతో ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రభావితులను "రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డును ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేస్తామన్నారు. తర్వాత అలాంటి వారిని మరింత ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. నగరాన్ని శుభ్రంగా, హరితంగా మార్చేందుకు ఇన్ఫ్లుయెన్సర్ల పాత్ర కీలకమన్నారు. ఇన్ఫ్లుయెన్సర్లు గుర్తించే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నగరంలో రూ.88 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా విస్తృత ప్రచారం చేయాలని కోరారు. బలమైన ప్రచారంతో యువతను ప్రేరేపించి, కొంత ఆలస్యమైనా లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. కర్నూలును ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడంలో అందరూ కలసి కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఇటీవల రెండు నెలల్లో అమలు చేసిన సంస్కరణల్లో ఓపెన్ ఫోరం, సి డి వేస్ట్ మేనేజ్మెంట్, నైట్ శానిటేషన్, ఓపి విభాగం ఏర్పాటు, ఫీల్డ్ లెవెల్ మానిటరింగ్ కోసం నోడల్ ఆఫీసర్ల నియామకం వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు. నగరంలో దాదాపు రూ.124 కోట్ల పెండింగ్ రెవెన్యూ వసూళ్లు ఉన్నాయని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేలా ప్రత్యేక ప్రచరం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రభావితులు అఖిల్, అమీన్, కోమల్, నవీన్ రెడ్డి, రాఘవేంద్ర, సూర్యప్రకాష్, అక్బర్, సురేష్, నితిన్, సాయినాథ్, రషీద్, రాజేష్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు ఆదర్శం

: గట్టి సంకల్పం క్రమశిక్షణతోనే ఏదైనా సాధ్యం : బీసీ ఇందిరా రెడ్డి
: మట్టి వినాయక విగ్రహాలు నిర్వహించడంలో శీనయ్య కృషి..



**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** స్వామి వివేకానంద యువతకు ఆదర్శవంతుడని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి నా బనగానపల్లె నా ఆరోగ్యం వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ ఇందిరారెడ్డి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని వాసవి పాలిటెక్నిక్ కళాశాలలకు స్వామి వివేకానంద 132వ చికాగో సర్వమత సభ సంస్మరణ కార్యక్రమాన్ని బొంతల ఫణీంద్ర ఆధ్వర్యంలోవాసవి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జివి రమణారెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామి హృదయానందా మహారాజ్ నెల్లూరు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు పాల్గొన్నారు. అలాగే బీసీ ఇందిరా రెడ్డి, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ నేటి యువత గట్టి సంకల్పంతో ముందుకు వెళ్లాలని ఏదైనా మనస్సు తటస్థంగా ఉంచి అనుకున్న లక్ష్యాలను నెరవేరే దిశగా నిరంతరం అన్వేషించాలని వారు చెప్పారు. స్వామి వివేకానంద భారతదేశ ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరిగిందన్నారు. విద్యార్థులు కూడా స్వామి వివేకానంద చిన్నతనం నుండి క్రమశిక్షణ పట్టుదల కలిగి ఉండి ప్రతి ఒక్కరూ వివేకానంద లాగ తయారు కావాలని ఆమె ఆకాంక్షించారు. బనగానపల్లె పట్టణంలోని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలని గట్టి సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగిందని, ఈ మేరకు గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య వారి బృందం కలిసి వంద శాతం బనగానపల్లె పట్టణంలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషిచేసి నీటి కాలుష్యాన్ని నివారించడం జరిగిందన్నారు. చెట్లు నాటే కార్య క్రమం ప్లాస్టిక్ నివారణ వంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ప్రయత్నం చేసి ఓడిపో.. కానీ ప్రయత్నం చేయడంలో మాత్రంఒడిపోకుటంగుటూరి శీనయ్య:ప్రయత్నం చేసి ఓడిపో.. కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు అని మహనీయుడు స్వామి వివేకానంద సూక్తులను విద్యార్థులకు టంగు టూరి శీనయ్య చెప్పారు. ప్రజా ఆరోగ్య దృశ్య ప్రకృతి ఆరోగ్యంగా ఉండేందుకు నా బనగానపల్లె నా ఆరోగ్యం అన్న దృఢ సంకల్పంతో బీసీ ఇందిరా రెడ్డి ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని టంగుటూరి శీనయ్య చెప్పారు. కీ.శే. పెండేకంటి వెంకటసుబ్బయ్య సేవలను టంగుటూరి శీనయ్య గుర్తు చేశారు. విజేతలైన విద్యార్థులకు స్వామి వివేకానంద జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, బి ఫణీంద్ర, శరత్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర, టీచర్ ప్రతాప్ భరతుడు కాలేజీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి భరోసా..!

టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి



**పెద్దకడబూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 25 లక్షల వరకు ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్యం కల్పిస్తూ పేదల వైద్యానికి సీఎం చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని టిడిపి ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి అన్నారు శనివారం పెద్దకడబూరు మండలానికి చెందిన 11 మంది కి వైద్య ఖర్చులకు గాను సీఎం రిలీఫ్ ఫండ్ కింద 4.13 లక్షల చెక్కులను మండల టిడిపి నాయకులతో కలిసి పంపిణీ చేశారు మండల పరిధిలో గవిగట్టు గ్రామానికి చెందిన నాలుగు రికి , ముచ్చిగిరి గ్రామానికి చెందిన ఇద్దరికి, కంబదహాల్ గ్రామానికి చెందిన ఒకరికి, కల్లుకుంట గ్రామానికి చెందిన ఒకరికి పెద్ద కడబూరు గ్రామానికి చెందిన ఒకరికి చొప్పున మొత్తం పదిమంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను అందజేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల వైద్యానికి కూటమి ప్రభుత్వము పెద్దపీట వేస్తుందని పేద ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి పెద్ద రోగాలైన ఎన్టీఆర్ వైద్య సేవ కింద దాదాపు 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చు అన్నారు ఇలాంటి పెద్ద జబ్బులు వచ్చిన ఎవరు భయపడనవసరం లేదని ప్రభుత్వమే ప్రజలకు అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి ఆయా గ్రామాల నాయకులు పెద్దకడబూరు హనుమంత రెడ్డి గవిగట్టు మల్లికార్జున కంబదహాల్ మురళీకృష్ణ గవిగట్టు డీలర్ హనుమంతు ఈరన్న పీకల బెట్ట హనుమంతు రామాంజనేయులు బసలదొడ్డి వీరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

– ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ



**చాగలమర్రి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో రూ.1.93కోట్లతో నిర్మించే ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగా ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి అధ్యయనం చేసిన ముఖ్యమంత్రి నారచంద్రబాబునాయుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆళ్లగడ్డలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించడానికి వైకాపా నాయకులు కక్కుర్తి పడి నిర్మాణాన్ని చేపట్టలేక పోయారని ఆరోపించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఆసుపత్రి పూర్తయ్యే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. చాగలమర్రి పట్టణంలో రెండు మండల రీసోర్స్ బిల్డింగులు మంజూరైనా యన్నారు. ఆళ్లగడ్డ, చాగలమర్రి పట్టణాల్లో రూ.60లక్షలతో బాక్స్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణానికి నిధులు మంజూరైనాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నాయకులు యూరియా కొరత ఉందని గగ్గోలు పెడుతున్నారన్నారు. గతంతో పోలిస్తే 300 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో అభివృద్ది సంక్షేమం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పరుగులు పెడుతున్నదన్నారు. మన రాష్ట్ర అభివృద్దిని చూసి ప్రక్కరాష్ట్రాల్లో ఈ విధంగా చేయాలని అనుకుంటున్నారన్నారు. ఆళ్లగడ్డ అభివృద్ధి ఒక భూమా కుటుంబంతోనే సాధ్యమైందని, గతంలో కూడ తన తల్లిదండ్రులు ఆళ్లగడ్డ అభివృద్దిని ఆకాంక్షించారని తెలిపారు. మన ప్రాంత ప్రజలు నేపాల్లో ఎవరైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలని ఎంఎల్ఏ కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయకుమార్, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్, వైద్యులు తస్లీమా, ఆరోగ్యవిస్తరణాధికారి వెంకటేశ్వర్లు, ఆర్అండ్బి ఎఇ సుబ్బరాయుడు, అసిస్టెంట్ ఎఇ దస్తగిరి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్బాష, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మస్తాన్వలి, జిల్లా మైనార్టీనాయకులు కొలిమిహుసేన్వలి, నంద్యాల జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లానాగరాజుయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా లక్ష్మిరెడ్డి రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లామౌలాలి, మాజీ సింగిల్విండో అధ్యక్షులు హుసేన్రెడ్డి, సర్పంచ్ స్వప్న, శ్రీనివాసరెడ్డి, కొలిమిసోను, కాటసానిరామిరెడ్డి, రాంపల్లెలక్ష్మిరెడ్డి, గురుశేఖర్రెడ్డి, నాదెండ్లబాబయ్య, శేఖర్రెడ్డి, నీటిసంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి అనిల్కుమార్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు ట్రన్స్ ఫారాలకు ప్రహరీ గోడ నిర్మించాలి.



**కర్నూలు సెప్టెంబర్ 13 : ప్రభాతవార్త ప్రతినిధి :** పట్టణంలో వివిధ కాలనీలలో ఉన్న విద్యుత్ ట్రాన్సా్ఫరాలకు ప్రహరీ గోడ నిర్మించి ప్రమాదాల నుండి ప్రమాదాల నుంచి నివారించాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు రాజీవ్ గృహకల్ప లో అదేవిధంగా 14 ట్రాన్స్ఫర్లు ప్రహరీ గోడ లేక పిచ్చి మొక్కలు మొలకెత్తి ప్రమాదాలకు నిలయంగా మారాయని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వాటిని గుర్తించి తక్షణమే ప్రహరీ గోడలు ప్రజలను ప్రమాదాల భారీ నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరపతి సంఘాల అభివృద్ధిపై చర్చలు



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 13: ప్రభాతవార్త :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ డి. విష్ణువర్ధ నరెడ్డి అధ్యక్షతన, కర్నూలు సరిహద్దులోని హోటల్ కె. ఫర్చ్యూన్ హాల్లో జిల్లా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అభివృద్ధిపై సమీక్షా సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎర్రసాని నాగేశ్వరరావు యాదవ్, పలు పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు, కె.డి.సి.సి.బి అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతాంగానికి రుణ సౌకర్యాలు, ఎరువులు అందించడంలో చురుకుదనం అవసరమని సూచించారు. పెండింగ్ బకాయిల వసూలులో సొసైటీ అధ్యక్షులు, బ్యాంకు అధికారులు కృషి చేయాలని కోరారు. గత వై.సి.పి ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల పేరుతో జరిగిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ, ఇప్పుడు విష్ణువర్ధనరెడ్డి నేతృత్వంలో బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించగలమనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. చైర్మన్ డి. విష్ణువర్ధనరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 99 సొసైటీలలో ఇప్పటి వరకు 46 సొసైటీలలో మాత్రమే రికవరీ జరిగిందని, ఇంకా 53 శాతం వసూలు చేయాల్సి ఉందని, దాదాపు 550 కోట్ల బకాయిలను వీలైనంత తొందరగా రికవరీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సొసైటీలకు సొంత భవనాలు, లాకర్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అదేవిధంగా మహిళా సంఘాలను ఆకర్షించి వారికి తక్కువ వడ్డీకే రుణ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని, సొసైటీ అధ్యక్షులు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సహకారం అందించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించడానికి ఇది మంచి అవకాశం కావచ్చని, అధ్యక్షులు తమ స్థానాలను నిలబెట్టుకునేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన కె.డి.సి.సి. బ్యాంకు అధికారులు కూడా పాల్గొన్నారు.

# జాతీయలోక్ అదాలత్



**కర్నూలు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి గారైన జి. కబర్ది ఆధ్వర్యంలో శనివారం 1392025 న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలలో 8122 కేసులు పరిష్కారం అయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 60 మంది రైతుల వారసులకు 83,96,374/ రూపాయల నష్టపరిహారాన్ని జిల్లా జడ్జి వారి చేతుల మీదుగా ఇప్పించడం జరిగినది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ మొత్తం రెండు జిల్లాల్లో 20 బెంచీలను ఏర్పాటు చేసి 8122 కేసులను పరిష్కరించామని తెలిపారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, సిబిఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, కర్నూలు బార్ ప్రసిడెంట్ హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ మరియు జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, కోర్టుమా నిటరింగ్ సి ఐ. రామానాయుడు, న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

: చైర్మన్గా కేజే గోవింద్ రెడ్డి



**కర్నూలు , హాస్పిటల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :** 13న ప్రస్తుతమున్న రెడ్ క్రాస్ సొసైటీ కార్యనిర్వాహక కమిటీ కాల పరిమితి 15 తేదీ న ముగియనున్న నేపథ్యంలో నూతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ సునయన ఆడిటో రియం నందు డి. ఆర్. ఓ రెడ్ క్రాస్ సంస్థ విజయవాడ నుండి ఎలక్షన్ పరిశీలకుడు మరియు సంస్థ జీవిత కాల సభ్యులు, అసోసియేట్ సభ్యులు, మరియు సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు, చెర్మన్ గా కే. జి. గోవింద రెడ్డి , వైస్ చైర్మెన్ గ అరుణ మేడం , కోశాధికారి గ నరసింహ , మరియు ఈ.సి. మెంబెర్స్ గ్న. చైర్మెన్ శ్రీనివాసులు , రఘు నాథ్ రెడ్డి ,కే.వి. సుబ్బారెడ్డి ,మరియు మీనాక్షి మేడం ,భీమ శంకర్ రెడ్డీ , ఎం. జే.. బాబురాజు మరియు,సుబ్బా రెడ్డీ గారిని ఎన్నుకున్నారు.ఏం. సి. మెంబెర్ గ ప్రభాకర్ రెడ్డి ఎన్నికయ్యారు

# రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించిన : ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



**గోనెగండ్ల సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో చింతాలముని, నల్లారెడ్డి స్వాముల వారి దశిమి మహోత్సవం సందర్భంగా శనివారం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు 4పళ్ళ, 6పళ్ళ, న్యూ క్యాటగిరి లుగా మూడు ధపాలుగా జరుగుతాయి. అయితే శనివారం జరిగే 4పళ్ళ ఎద్దుల పోటీలకు పలు ప్రాంతాల నుంచి 18 టీమ్లు హాజరయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఈ పోటీలు ప్రారంభిమయ్యాయి. ఎద్దుల పోటీలను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి జనం అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈలాంటి పోటీలు జరపడం వల్ల కొన్ని ప్రాంతాల సంస్కృతులు ఇతర ప్రాంతాలకు తెలియడంతో పాటు ఆచారవ్యవహారాలు కూడా ఇతరులు తెలుసుకుంటారని ఆయన అన్నారు. జాతర్లలో ఈలాంటి పోటీలు ఆరోగ్యకరంగా ఉంటాయని ప్రజలకు ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, నజీర్సాహెబ్, నూరఅహ్మద్, భాతరం రహంతుల్లా, కాంట్రాక్టర్ షేక్షావలి, బేతాళ బడేసాహెబ్, రామాంజినేయులు, ఫకృద్దిన్, రామేష్నాయుడు, అడ్వకే ట్స్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఐరన్బండ మాబాషా, రాంపురం రఫిక్, రమేష్నాయుడు, సదీప్నాయుడు, రంజాన్, వలి, మిన్నల్లా తదితరులు పాల్గొన్నారు.

**ఉల్లి రైతుల సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా : బీవీ**

ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి సీఎం చంద్రబాబుతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు తీసు కుంటామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులు గిట్టు బాటు ధర లేకపోవడంతో చాల ఇబ్బందులు పడుతున్నారు. అయితే ప్రభుత్వం క్వింటం రూ.1200లను మద్దత్తు ధరగా ప్రకటించిదని తెలిపారు. అలాగే ఉల్లితో పాటు మిగతా పంటలను సాగు చేసుకున్న రైతులు కూడా అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బ దిన్నాయి. కావున వారు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేవిధంగా సీఎంతో మాట్లాడుతానన్నారు. కూటమీ ప్రభుత్వ ఏర్పాటయ్యాక సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఇది గుర్తు పెట్టుకొని వైసీపీ నాయకులు మాట్లాడాలని ఆయన సూచించారు. వైసీపీ నాయకులు ఆప్రభుత్వంలో ఎమ్మిగనూరుకు చేసిన ఒక్క మంచి పని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. గతంలో టీడీపీ పాలనలో ఆర్డీఎస్ పనులకు గాను రూ.2వేల కోట్లు మంజూరు చేయిస్తే వైసీపీ ప్రభుత్వం రివర్స్టెండర్ పేరుతో పనులకు నిలిపివేసిందన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని బీవీ అన్నారు.

# పందుల మధ్యలో జీవనం.

: కాలనీలో సమస్యను అధికారులు పరిష్కరించాలి.
గుడిసె కృష్ణమ్మ.



**ఆదోని సెప్టెంబర్ 13 ప్రభాతవార్త. :** పట్టణంలోని విజయనగర్ కాలనీవాసులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటిలో పందుల మధ్యలో కాలనీవాసులు జీవనం కొనసాగిస్తున్నారని. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. శనివారం విజయనగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకుని మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు విజయనగర కాలనీలోని సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండగిరి బాబురావు కార్వాన్ పేట లక్ష్మీనారాయణ నాగరాజ్ భరత్ రాఘవేందర్ రెడ్డి విజయ్ రసూల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# నూతన కలెక్టర్ కు అభినందనలు



**కర్నూలు కార్పొరేషన్ సెప్టెంబర్ 13. ప్రభాతవార్త.** కర్నూలు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు అయిన నాగరాజు, జిల్లా సెక్రెటరీ అయిన లక్ష్మీరాజు వారి ఆధ్వర్యంలో నూతనముగా కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు శ్రీమతి డాక్టర్ అట్టాడ సిరి, గారిని నేడు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో కర్నూల్ డివిజన్ ప్రెసిడెంట్ వి. రామాంజనేయులు, కర్నూల్ డివిజన్ సెక్రెటరీ వేణుగోపాలరావు కలిసి కలెక్టర్ గారికి పుష్పగుచ్చం అందించారు, నూతనముగా భాధ్యత చేపట్టిన కలెక్టర్ గారికి అభినందనలు తెలిపారు, మరియు రెవెన్యూ సభ్యులు కర్నూల్ డివిజన్ ట్రెజరర్ విష్ణు ప్రసాద్, కలెక్టరేట్ యూనిట్ సెక్రటరీ లోకేశ్వర్ రెడ్డి, మహిళా వింగ్ చైర్మన్ శ్రీమతి సహారా బాను మరియు ఇతర సభ్యులైన లోకేశ్వరి, శివరామ్, దినోజ్ రాజశేఖర్, క్రిష్ణ వేణి, ప్రకాష్ రాజ్ మిగతా ఇతర సభ్యులందరూ పాల్గొన్నారు.



# కలచట్లలో పట్టపగలు దొంగతనం

**ప్యాపిలి సెప్టెంబర్12 ప్రభాతవార్త:** గతంలో దొంగలు రాత్రిళ్ళు ఇళ్లలోకి చొరబడి చోరీలు చేసేవారు. చోర శిఖామణులు కూడ తమ ట్రెండ్ ను మార్చుకున్నారు. పట్టపగలు ఇళ్లలో దొంగతనాలు చేసి పోలీసులకు సవాలు విసురుతున్నారు. మండల పరిధిలోని కలచట్ల గ్రామంలో బాల వెంకట్రాముడు ఇంటిలో శనివారం నాలుగు తులాల బంగారు నగలు, 60 వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు ఎస్సై మధుసూదన్ తెలిపారు. పొలానికి వెళ్లి తిరిగి వచ్చాక బీరువా పగుల కొట్టినట్లు గమనించి దొంగతనం జరిగినట్లు బాల వెంకటరాముడు పిర్యాదు చేశారని పేర్కొన్నారు. బాధితుని కుమారుడు నంద్యాల స్పెషల్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు.. పోలీస్ వారి ఇళ్లలోనే దొంగతనం జరిగితే సామాన్య ప్రజల సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో పగలే దొంగతనం జరగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు....

# సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి

– మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, సెప్టెంబరు13, ప్రభాతవార ;** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి చేతులమీదుగా శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన కడతట్ల నరసింహులకు రూ.43 వేలు, అలాగే మేకల చిన్నహుసేనికి రూ.35 వేలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ చెక్కులను బాధితులకు ఇన్చార్జి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ను వినియోగించుకోవాలని సూచించారు. హృద్రోగ సమస్యలతో బాధపడే వారు సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఘునాథ్రెడ్డి, పోలి వీరేష్, పోలి శివప్ప, చిదానంద, బండ్రాళ్ల నరసింహులు, మజ్జిగ బొజ్జప్ప, అయ్యన్న, నాగేష్, శివశంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో యువకుడి మృతి



**వెలుగోడు, సెప్టంబరు 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన పోసి ఓబులేష్(25) అనే యువకుడు విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. శనివారం పోసి ఓబులేష్ తన ఇంట్లో బట్టలు ఇస్త్రీ చేయడానికి ఇస్త్రీ పెట్టె ఆన్ చేసి కొంత సమయం తరువాత హీట్ అయిందో లేదో అని గమనించడానికి ఐరన్బాక్స్కు చేయి తాకగా ఇస్త్రీ పెట్టెకు విద్యుత్ పాకడంతో షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ సంఘటనతో ఎస్సీ కాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి.